ప్రజాశక్తి

గురువారం 18 జులై 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు







కుడికాల్వకు నీరు విడుదల

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జున సాగర్ ప్రాజెక్టు కుడికాల్వకు నీటిని అధికారులు బుధవారం విడుదల చేశారు. కృష్ణానది యాజమాన్య బోర్డు అదేశాలతో కుడికాల్వ 5, 7వ గేట్ల ద్వారా 5,500 క్యూసెక్కులను ఓ అండ్ ఎం ఈఈ శ్రీహరి దిగువకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి అవసరాల నిమిత్తం 4.5 టీఎంసీలను రోజుకు 5,500 వేల క్యూసెక్కుల చొప్పున 9 రోజుల పాటు విడుదల చేస్తామని చెప్పారు. కుడి కాల్వ పరిధిలోని చెరువులను, కుంటలను నింపుకొని తాగునీటి నిమిత్తం వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిఇ మురళీధర్, జేఈ బాబూమియా పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిహెచ్ బాబూరావు

రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి-గుంటూరు

నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వం రాజధాని అభివృద్ధికి నిధులు కేటాయించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్.బాబూరావు కోరారు. బుధవారం బ్రాడీపేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.నేతాజి అధ్యక్షతన సిపిఎం జిల్లా విస్తృత సమావేశం నిర్వహించారు. బాబూరావు మాట్లాడుతూ రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతిని ప్రకటించి, రాజధానిలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వివిధ శాఖల భవనాలు, నివాస భవనాలు వెంటనే పూర్తి చేయాలని, తక్షణం అవసరమైన పరిపాలన భవనాలను నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. రాజధానికి భూములిచ్చిన రైతులకు కౌలు ఇస్తూనే కాలపరిమితిని పెంచాలన్నారు. అసైన్డ్ రైతులకు ప్యాకేజిని పెంచాలని, రైతులకు ఇచ్చిన ప్లాట్లను అభివృద్ధి చేయాలని కోరారు. రాజధాని ప్రాంతంలోని పేదల జీవన ప్రమాణాలను పెంచేలా వారికి ఉపాధి కల్పించాలని, రాజధాని పేదలకు ఇస్తున్న పింఛను నెలకు రూ.6 వేలకు పెంచాలని అన్నారు. రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధుల కోసం కేంద్రంపై పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 3వసారి అధికారంలోకి వచ్చాక క్రిమినల్ చట్టాల్లో మార్పులు తెచ్చి ప్రతిపక్షాలపై నిర్బంధం ప్రయోగించే చర్యలు చేపడుతున్నారని, ఈ విధానాలకు వ్యతరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజలకు కూటమి ఇచ్చిన హామీలు అమలు చేయాలని, గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించేందుకు, పెదవడ్లపూడి హైలెవల్ ఛానల్‌ను పూర్తి చేసేందుకు నిధులు కేటాయించాలని కోరారు. జిల్లాలోని అన్ని ఇసుక రీచ్ అన్ని ఇసుక రీచ్‌లను తెరిచి వాటికి దారులు ఏర్పాటు చేయాలని, పేదలకు ఇసుక అందుబాటులోకి తేవాలని, భూ యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులిచ్చి, పంట రుణాలు మంజూరు చేయాలని సమావేవం తీర్మానించినట్లు తెలిపారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇఅప్పారావు, కె.నళినికాంత్, ఎన్.భావన్నారాయణ, ఎం.రవి, సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు, జె.వి.రాఘవులు, నాయకులు ఎల్.అరుణ, డి.వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఊపందుకున్న ఖరీఫ్

డెల్టాలో వెద పద్ధతిలోనే వరి సాగు - విస్తారంగా పత్తి, నామమాత్రంగా మిర్చి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి



గుంటూరు జిల్లాలో ఖరీఫ్ సాగు ఊపందుకుంది. ఈ ఏడాది ఖరీఫ్‌లో 3.12 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలను సాగు చేస్తారని అంచనా ఉండగా ఇప్పటివరకు 87 వేల ఎకరాల్లో వివిధ రకాల పంటలను సాగు చేశారు. వర్షాభావ పరిస్థితులు తొలగిపోయి విస్తారంగా వర్షాలు కురవడం వల్ల రైతులు వ్యవసాయం వైపు పరుగులు పెడుతున్నారు. డెల్టా ప్రాంతానికి పట్టిసీమ నుంచి గోదావరి జలాలు వస్తుండటం, వర్షాలు కూడా ఆశాజనకంగా ఉండటంతో ▶ 2లో



మృతురాలి కుటుంబీకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

దోషిని కఠినంగా శిక్షిస్తాం

బాలిక కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చేబ్రోలు

అడబిడ్డల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అన్నారు. చేబ్రోలు మండలం కొత్తరెడ్డిపాలెంలో ఈనెల 15వ తేదీ సోమవారం హత్యకు గురైన 7వ తరగతి విద్యార్థిని కుటుంబాన్ని వారి సొంతూరైన ఏటుకూరులో ఎమ్మెల్యే బుధవారం పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హంతకుణ్ణి అరెస్ట్ చేసి కఠినంగా ▶ 2లో

బాలిక హత్య కేసులో నిందితుడి ఫొటో విడుదల



ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని కొత్త రెడ్డిపాలెంలో బాలిక హత్య కేసులో నిందితుడి ఫొటోఉ పోలీసులు బుధవారం విడుదల చేశారు. ప్రస్తుతం నిందితుడు పరారీలో ఉన్నాడని, ఆచూకీ తెలిసిన వారు చేబ్రోలు ఎస్ఐ : 8688831384, పొన్నూరు రూరల్ సిఐ : 9440796167, తెనాలి డిఎస్‌పి : 9440796206 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని కోరారు.

పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్న అన్నదాతలు

'అన్నదాత సుఖీభవ' పథకాన్ని తక్షణమే అమలు చేయాలి : రైతు, కౌలురైతు సంఘాలు డిమాండ్ 8లో

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం

గుంటూరు జిల్లా నూతన ఎస్పిగా బాధ్యతలు చేపట్టిన సతీష్‌కుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు జిల్లా నూతన ఎస్పిగా ఎస్.సతీష్‌కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. కాకినాడ జిల్లా ఎస్పిగా పనిచేస్తూ బదిలీపై గుంటూరు వచ్చిన ఆయన తొలుత జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం గుంటూరు రేంజి ఐ.జి. సర్వశ్రేష్ట త్రిపాఠిని, కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీని వేర్వేరుగా కలిసి శాంతిభద్రతల పరిరక్షణ, ఇతర అంశాలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సుదీర్ఘంగా చర్చించారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంలో ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ గుంటూరు జిల్లా రాజధాని ప్రాంతమైనందున విఐపిల పర్యటనలు ఎక్కువగా ఉంటాయని, శాంతిభద్రల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తామని చెప్పారు. విఐపిల పర్యటన, సచివాలయం, అసెంబ్లీ, ఇతర ముఖ్యనేతల భద్రతలపై కూడా పూర్తిగా దృష్టి పెడతామన్నారు. గంజాయి రవాణా, విక్రయంపై ఉక్కుపాదం మోపుతామన్నారు. బాలికలు, మహిళలు, వృద్ధులకు రక్షణ కల్పిస్తామన్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామన్నారు. కార్యక్రమంలో తూర్పు డివిజన్ ఎఎస్‌పి నిచికేట్ షేల్కి, అడ్మిన్ అడిషనల్ ఎస్పి జివి రమణమూర్తి, లా అండ్ ఆర్డర్ అదనపు ఎస్పి శ్రీనివాసరావు, ఎఆర్ అదనపు ఎస్పి హనుమంతు, క్రైమ్ అదనపు ఎస్పి శ్రీనివాస రావు ఎస్ఐబి అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వరరావు, డీఎస్పీలు, సిఐలు పాల్గొన్నారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్పి సతీష్‌కుమార్



ఎమ్మెల్యే అరవింద బాబును సత్కరిస్తున్న నూతన కార్యవర్గం

చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ నరసరావుపేట నూతన అధ్యక్షునిగా వనమా సాంబశివరావు (శివ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా పచ్చిపులుసు సతీష్ కుమార్, కోశాధికారిగా దేసు శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా వనమా సాంబశివరావు మాట్లాడుతూ నరసరావుపేటలో వ్యాపారస్తులకు అన్ని విధాలుగా ఛాంబర్ అండగా ఉంటుందన్నారు. వ్యాపారస్తులు కూడా తమ వ్యాపారాలను నీతి నిజాయితీతో నిర్వహించాలని వినియోగదారుల పట్ల మర్యాదపూర్వకంగా మెలుగుతూ వారికి నాణ్యమైన సేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి వ్యాపారునిపై ఉందని గుర్తు చేశారు. చాంబర్ ఆఫ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుకు ఛాంబర్ ఆఫ్ కామర్స్ తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు నూతన కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గ సభ్యులకు ఆయా వ్యాపార వర్గాలు పట్టణ ప్రముఖులు అభినందనలు తెలిపారు.

యథాతథంగా మూడు రైళ్లకు హాల్ట్

రైల్వే అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే యరపతినేని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నారాయణద్రి, విశాఖ, చెన్నై ఎక్స్ ప్రెస్స్ లను ఈనెల జులై 19వ తేదీ నుండి పల్నాడు జిల్లా నడికుడి, పిడుగురాళ్ల రైల్వే స్టేషన్లలో స్టాపింగ్‌ను ఎత్తి వేస్తున్నట్లు రైల్వే అధికారులు మంగళవారం ప్రకటించడంపై ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈనేపథ్యంలో బుధవారం గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు స్పందించి రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడారు. గురజాల నియోజకవర్గ ప్రజల అవసరాల దష్ట్యా, ప్రజలు ఇబ్బంది పడకుండా నడికుడి, పిడుగురాళ్ల స్టేషన్లో ఈ మూడు ట్రైన్లకు స్టాపింగ్ ఇవ్వాలని అధికారులను కోరారు. రైల్వే అధికారులు కూడా సానుకూలంగా స్పందించి, ఈనెల జులై 21 నుండి యథావిధిగా పల్నాడు జిల్లా, నడికుడి, పిడుగురాళ్ల రైల్వే స్టేషన్లలో నారాయణద్రి, విశాఖ, చెన్నై ఎక్స్ ప్రెస్స్ లకు స్టాపింగ్ (నిలిపేందుకు అంగీకరించారని యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు.

దోషిని కఠినంగా శిక్షిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

శిక్షించి న్యాయం చేస్తామన్నారు. కుటుంబానికి అని విధాలా అండగా ఉంటామని, ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని హామీనిచ్చారు. ఆర్థిక సాయంతో పాటు ఇంటి స్థలం మంజరయ్యేలా చూస్తామన్నారు. ఈ ఘటనపై హోం మంత్రితో ఇప్పటికే మాట్లాడామని, పోలీసులు దర్యాప్తును మరింత వేగవంతం చేసి నిందితుణ్ణి అరెస్టు చేస్తారని చెప్పారు. ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం పటిష్ట చర్యల్లో భాగంగా ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేసి నిందితులను కఠినంగా శిక్షించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోందని అన్నారు. అడబిడ్డలపై ఇటువంటి దాడులు జరగకుండా అవగాహన కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తుందని చెప్పారు.



రైతు, కౌలురైతు, వ్యవసాయ కార్మికుల సమస్యలపై

నేడు, రేపు ప్రచార ర్యాలీలు, వినతులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలపై గురు, శుక్రవారాల్లో జరిగే ప్రచార ర్యాలీలను జయప్రదం చేయాలని రైతు, కౌలురైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు, వ్యవసాయ కార్మిక పల్నాడు జిల్లా కార్యదర్శులు ఏపూరి గోపాలరావు, వై.రాధాకృష్ణ, జి.రవిబాబు పిలుపునిచ్చారు. అన్ని గ్రామాల్లోని సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల్లో వినతిపత్రాలు ఇవ్వాలన్నారు. గత ఖరీఫ్ సీజన్లో వచ్చిన కరువు, తుపాన్లతో రాష్ట్రంలో రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని, వరుస కరువు, తుపాన్, ప్రకృతి వైపరీత్యాలతో పంటలు పండక, అరకొర పండినా మార్కెట్లో సరైన ధరల్లేక అప్పులు పాలయ్యారని తెలిపారు. నష్టాల కారణంగా అప్పులపాలైన రైతుల ఆత్మహత్యలు కొనసాగుచున్నాయని, వాటిని నివారించి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. కౌలురైతులకు గుర్తింపు కార్డుల మంజూరుకు ఆటంకంగా ఉన్న భూ యజమాని సంతకం నిబంధనను ఎత్తేయాలని డిమాండ్ చేశారు. రైతులను, కౌలు రైతులను ఆదుకునేందుకు కేరళ ప్రభుత్వం తరహాలో రైతు రుణ విమోచన చట్టం తేవాలని, రైతులు, కౌలు రైతులకు రూ.2 లక్షల వరకు బ్యాంకు రుణాలను మాఫీ చేయాలని కోరారు. రైతుల పరిస్థితే అగమ్య గోచరంగా ఉంటే వారిపైన ఆధారపడిన వ్యవసాయ కార్మికుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందన్నారు. ఈ పరిస్థితుల్లో రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం గురు, శుక్రవారాల్లో సామూహిక రాయబారాలు నిర్వహించి, సంతకాలతో కూడిన వినతిపత్రాలు గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాల్లో ఇవ్వనున్నట్లు నాయకులు తెలిపారు.

కేజీబీవీ పిఇటి, వాచ్‌ఉమెన్ మధ్య ఘర్షణ

ప్రజాశక్తి-ఈపూరు

మండల కేంద్రమైన ఈపూరుల్లోని కేజీబీవీ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయురాలు, వాచ్‌ఉమెన్‌లు ఘర్షణ పడిన ఘటన బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈనెల 15వ తేదీన కేజీబీవీ పాఠశాలకు ఎదురుగా ఉన్న ఏపీ మోడల్ స్కూల్, జెడ్‌పి పాఠశాల విద్యార్థులు పాఠశాల ముగిసిన అనంతరం వారి గ్రామాలకు వెళ్లేందుకు రోడ్డుపై బస్సు కోసం ఎదురుచూస్తున్నారు. ఆ సమయంలో వర్షం పడటంతో విద్యార్థులు తడవకుండా ఉండేందుకు కేజీబీవీ పాఠశాల వరండాలోకి వెళ్తుండగా ఆ సమయంలో అక్కడే ఉన్న వ్యాయామ ఉపాధ్యాయురాలు, వాచ్‌ఉమెన్‌లు లోపలకి వద్దని ఒకరు, వెళ్లాలని మరొకరు అనటంతో ఇద్దరి మధ్య వాదన పెరిగింది. అది కాస్త ఘర్షణకు దారి తీసింది. ప్రిన్సిపాల్ ద్వారా విషయం తెలుసుకున్న పల్నాడు జిల్లా బాలికా అభివృద్ధి అధికారి పాఠశాలను సందర్శించనున్నట్లు సమాచారం.

ఊపందుకున్న ఖరీఫ్

(మొదటి పేజీ తరువాయి)

రైతులు వరిసాగుకు ఆసక్తి కనబరుస్తున్నారు. గత వారం రోజుల్లో డెల్టా పరిధిలో దాదాపు 50 వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. అయితే నేరుగా వెదపద్ధతిలోనే వరి సాగు జరిగింది. నారుమళ్ల పోసి నాట్లు వేసే పద్ధతి కంటే వెద సాగుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. డెల్టాలో వరి సాగుకు ఆగస్టు చివరి వరకు అవకాశం ఉందని అధికారులు చెబుతు న్నారు. ఈనెల 10వ తేదీ నుంచి పట్టిసీమ నుంచి ప్రకాశం బ్యారేజి ద్వారా సాగు నీరు పుష్కలంగా వస్తుంది. అంతేకాకుండా గత నెలలోనే పశ్చిమ డెల్టాలోని ఎక్కువ మండలాల్లో అవసరానికి మించి వర్షం కురిసింది. ఈనెలలో కూడా ఇప్పటికే వర్షాలు ఆశాజనకంగా ఉన్నాయి. డెల్టాలో 1.64 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 50 వేల ఎకరాల్లో వరి సాగైనట్లు అధికారులు తెలిపారు. అయితే మళ్లీ అధిక వర్షాలు కురిసి పొలాల్లో ఎక్కువ రోజులు నీరు నిలిస్తే వెదపద్ధతిలో సాగు చేసిన వరి పైరుకు నష్టం జరుగు తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. గతేడాది ఆగస్టులో కూడా ఇలానే వెద పద్ధతిలో సాగు చేసిన రైతులు ఆదిలోనే నష్ట పోయారు. ఇలా ఉండగా కొన్ని ప్రాంతా ల్లో మాత్రం నారుమళ్ల పోశారని వారు వరినాట్లు త్వరలో వేస్తారని భావిస్తున్నట్టు అధికారులు చెప్పారు.

జిల్లాలో 67 వేల ఎకరాల్లో పత్తి సాగవుతుందని అంచనా వేయగా 22 వేల ఎకరాల్లో సాగు చేశారు. ఇతర పంటలు మరో మూడు వేల ఎకరాల్లో సాగు చేశారు. 52 వేల ఎకరాల్లో మిర్చి సాగు జరుగుతుందని అంచనా వేయగా ఇప్పటి వరకు కేవలం 50 ఎకరాల్లోనే మిర్చి వేశారు. ఐదువేల ఎకరాల్లో కూరగాయలు సాగవుతుందని అంచనా వేయగా ఇప్పటివరకు 2600 ఎకరాల్లో వేశారు. ఈ ఏడాది మినుము, పెసర వేయడానికి రైతులు ఆసక్తి చూపలేదు. దాదాపు 6 వేల ఎకరాల్లో మినుము సాగు అవుతుందని భావించగా కేవలం 1250 ఎకరాల్లోనే సాగైంది. 4 వేల ఎకరాల్లో పసుపు సాగవ్వాల్సి ఉండగా ఇప్పటి వరకు 2200 ఎకరాల్లో వేశారు. జిల్లాలో జూన్‌లో మొత్తం 97.1 మిల్లీ మీటర్ల వర్ష పాతం నమోదు కావాల్సి ఉండగా 160.5 మిల్లీ మీటర్లవర్షపాతం నమోదైంది. జులైలో 164.9 మిల్లీ మీటర్లకు గాను ఇప్పటివరకు 129.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమో దైంది. అల్పపీడన ప్రభావంతో రానున్న నాలు గు రోజులపాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ఇప్పటికే ప్రకటించింది. దీంతో రైతులు వెదపద్ధతిలో వరి సాగుకు, పత్తి విత్తనాలు నాటేందుకు ఒక వారం రోజులు విరామం తీసుకోవాలని యోచిస్తున్నారు.

అందరూ చూస్తుండగానే దారుణ హత్య

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని ముండ్లమూరు బస్టాండ్‌లో బుధవారం రాత్రి ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. వినుకొండ పట్టణానికి చెందిన షేక్ రషీద్ (28)ను జిలానీ అనే యువకుడు విచక్షణారహితంగా పదునైన కత్తితో అతి కిరాతకంగా నరికి హత్య చేశాడు. సేకరించిన వివరణ ప్రకారం మతుడు రషీద్ పట్టణంలోనీ ప్రభుత్వ వైన్ షాపులో సూపర్వైజర్‌గా పని చేస్తున్నాడు. బుధవారం రాత్రి 8 గంటల సమయంలో ముళ్లమూరు బస్టాండ్‌లోని వైన్‌షాప్ వద్ద రోజువారి అమ్మకాల వివరాలు లెక్కలు చూస్తుండగా షేక్ జిలాని అనే యువకుడు వైన్ షాప్ వద్దకు వచ్చి రషీద్‌ను బయటకు పిలిచి పదునైన కత్తితో ఒక్కసారిగా దాడి చేసి నరకటంతో రషీద్ కుప్పకూలిపోయాడు. అనంతరమూ రషీద్‌ను జిలాని అతి కిరాతకంగా కత్తితో మెడ, తల, చేతులను నరికాడు. ఎడమ చెయ్యి తెగిపడిపోయింది. ప్రజలందరూ చూస్తుండగానే ఈ హత్య జరిగింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన ప్రాంతానికి చేరుకుని రక్తపు మడుగులో కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న రషీద్‌ను పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే రషీద్ మరణించినట్లు వైద్యులు తెలిపారు. వినుకొండ పట్టణ సిఐ సాంబశివరావు ఆస్పత్రికి చేరుకొని మృతుని బంధువుల నుండి వివరాలు సేకరించారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. నిందితుడు జిలాని పరారీలో ఉన్నట్లు సమాచారం.



కోటప్పకొండ వద్ద శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య శిబిరం

600 మందికి పైగా వైద్యసేవలు, 10 వేల మందికి అల్పాహారం పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ అన్నారు. బుధవారం తొలి ఏకాదశి సందర్భంగా నరసరావుపేట మండలం కోటప్పకొండ దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ప్రారంభించారు. సేవా దక్పథంతో ఉచిత వైద్య శిబిరంతోపాటు సందర్శకులకు అల్పాహారం, మజ్జిగ పంపిణీ చేసిన డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్, డాక్టర్ జ్ఞానేశ్వరి దంపతులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ మాట్లాడుతూ శిబిరంలో 600 మందికి ఉచితంగా బిపి, షుగర్, జలుబు, దగ్గు, జ్వరం, థైరాయిడ్ తదితర వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. జీవన విధానం, ఆహారపు అలవాట్లు మారిన నేపథ్యంలో ప్రతిఒక్కరూ వ్యాయామం, యోగా చేయాలని చెప్పారు. తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన సదస్సులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. వైద్య శిబిరంలో జనరల్ డాక్టర్ చల్లా వెంకటేశ్వరరావు, డాక్టర్ తేజస్విని, జనరల్ మేనేజర్ బైరెడ్డి ప్రవీణ్‌కుమార్, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసింసైదా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఫరూక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



బాలికలు నైపుణ్యాలు పెంపొందించుకుంటే అన్ని రంగాల్లో రాణిస్తారు

ప్రజాశక్తి - తుళ్లూరు

నేటి సమాజంలో మగ పిల్లలతో పాటు దీటుగా ఆడపిల్లలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలంటే వారు నైపుణ్యాలు పెంపొందించుకుని ముందుకు వెళ్లాలని గుడ్ షఫర్డ్ కాన్వెంట్ స్వచ్ఛంద సేవాసంస్థ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్టు ఇన్‌చార్జి సిస్టర్ లత అన్నారు. మండలం లోని మందడం గ్రామం ఎస్టీ కాలనిలో బాలల పార్లమెంట్,కిశోర బాలికలకు వృత్తి విద్యా, టెక్నికల్ కోర్సులపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిస్టర్ లత ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తక్కువ సమయంలో,త్వరగా జీవితంలో స్థిర పడాలంటే ఏ విధమైన కొర్సులు అందుబాటులో ఉన్నాయనే విషయాలపై అవగాహన కల్పించారు. మంగళగిరి మండల కో ఆర్డినేటర్ నేలటూరి నాగమణి మాట్లాడుతూ, ఆడపిల్లలకు నర్సింగ్, కంప్యూటర్ ఎంబ్రాయిడరీ, కంప్యూటర్ షార్ట్ కోర్సుల గురించి వివరించారు. నేటి సమాజంలో మగ పిల్లలకు పాటు దిటు గా ఆడపిల్లలు కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని విజయలక్ష్మి వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో తెలివి ఉంటే చాలు ఏ రంగంలోనైనా ఆడపిల్లలు దూసుకొని వెళ్ళవచ్చు అన్నారు. కమ్యూనిటీ ఆర్గనైజర్ అత్తోట పోతురాజు మాట్లాడుతూ, ప్రస్తుత ప్రపంచం అంతా మాట్లాడుకొనే వ్యక్తి సునీత విలియమ్స్ కూడా మహిళే అయినా ధైర్యంగా అంతరిక్షం లోకి వెళ్ళగలిగిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది నాగమణి, విజయలక్ష్మి, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిస్టర్ లత

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (0/0 DISTRICT REGISTRAR) AT NARASARAO PET, PALNADU DISTRICT

DISPUTE No. 133/2021

Between:
M/s Shriram Chits Pvt Ltd..Bapatla BranchRep by its Legal Manager/ G.P.A Holder, ...Disputant
And
Jampani Vijaya Lakshmi and others ....Opponents

OP4): Borra Rama Lingeswara Rao S/o Sambasiva Rao, Hindu, aged 37 Years, Employee W/as Police Conistable Police Quarters, Tadepalli, Guntur (DT).

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs. 3,92,339/- against you are hereby Summoned/ notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the 27-07-2024 at O/o District Registrar, Narasarao pet 10.30 AM. in the Morning, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense.

Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court, this 22th day of June 2024.

DEPUTY REGISTRAR OF CHITS, Narasaraopet

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (0/0 DISTRICT REGISTRAR) AT NARASARAO PET, PALNADU DISTRICT

DISPUTE NO.132/2021

Between:
M/s Shriram Chits Pvt Ltd.., Bapatla Branch Rep by its Legal Manager/G.P.A. Holder, ...Disputant
And
Jampani Ramesh Babu and others ....Opponents

OP3): Borra Rama Lingeswara Rao S/o Sambasiva Rao, Hindu, aged 37 Years, Employee W/as Police Conistable Police Quarters, Tadepalli, Guntur(DT).

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs. 7,76,980/- against you are hereby Summoned/ notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the 27-07-2024 at O/o District Registrar, Narasarao pet 10.30 AM. in the Morning, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense.

Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court, this 22th day of June 2024.

DEPUTY REGISTRAR OF CHITS, Narasaraopet

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (0/0 DISTRICT REGISTRAR) AT NARASARAO PET, PALNADU DISTRICT

DISPUTE NO. 214/2021

Between:
M/s Shriram Chits Pvt Ltd.., Bapatla Branch Rep by its Legal Manager/G.P.A.Holder, ...Disputant
And
Naralasetty Venkata Rajesh and others ...Opponents

OP2): Chakka Ramakrishna, S/o Panakala Rao, Hindu, aged 38 Years, Business and R/o D NO. 11- 3-50, Old M.L.A, Bazer, Chenchupet, Tenali, Guntur (DT).

OP3): Gopu Venkata Rao, S/o Radha Krishna, Hindu, aged 39 Years, Busness and R/o D. No.1-3 -6, Near Babu Rao, Hospatal, Guntur, Guntur (DT).

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs. 2,37,632/- against you are hereby Summoned/ notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the 27-07-2024 at O/o District Registrar, Narasarao pet 10.30 AM. in the Morning, to answer the claim, and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense.

Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court, this 22th day of June 2024.

DEPUTY REGISTRAR OF CHITS, Narasaraopet

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET

Dispute. No. 141 / 2023

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Sattenapally Branch
Represented by its, Legal Officer. ... Disputant
A N D
KUMBAJADALA VENKATA ROSAIAH & Other ... Opponents

To
1. KUMBAJADALA VENKATA ROSAIAH, S/o. Pullaiah Age: 53 years, Occ: Business, R/o.H.No 1-4-48/1, Ranga colony, Sattenapalli, Guntur, District. Pincode- 522403.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 27-07-2024

Hence, you are hereby informed to appear before this court on **27-07-2024** at **10.00** A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //

J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET

Dispute. No. 155 / 2023

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Piduguralla Branch
Represented by its, Legal Officer. ... Disputant
A N D
AKKINAPALLI GOPINATH & Other ... Opponents

To
1. AKKINAPALLI GOPINATH, S/o. Saidulu Age:33 years,Occ: Business, R/o.H.No 26-38-145, 11th Line, A.TAgraharam, Guntur, District.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 27-07-2024

Hence, you are hereby informed to appear before this court on **27-07-2024** at **10.00** A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //

J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET

Dispute. No. 143 / 2023

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Sattenapally Branch
Represented by its, Legal Officer. ... Disputant
A N D
ANUMULA RAMA RAO & Other ... Opponents

To
1. ANUMULA RAMA RAO ,S/o. Subbarao, aged about: 63years, Occ: Rmp Doctor, R/o. VELPURU VILLAGE, ATCHEMPET, AT CHEMPET MD, GUNTUR, ANDRA PRADESH
2. RAVINDRANADH TAGORE AVVARI, S/o. VENKATESWARLU AVVARI, aged about 59 years, Occ: Teacher, R/o. 303, PARK ROAD, SATTENAPALLI, GUNTUR, ANDRA PRADESH
3. KRISHNA DEVARAKONDA, S/o. Thathaiah, aged about 47 years, Occ: Supervisor, R/o. 14-69A, DODLERU ROAD, VELPURU KROSURU, GUNTUR, ANDHRA PRADESH

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 27-07-2024

Hence, you are hereby informed to appear before this court on 27-07-2024 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //

J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET

Dispute. No.127 / 2023

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Macherla Branch
Represented by its, Legal Officer. ... Disputant
A N D
MOGILI RAMAIAH & Other ... Opponents

To
1. Ramaiah Mogili, S/o. Chandraiah, aged about: 45years, Occ: Agriculture, R/o. 4-104, Yarrapalem (VLL), PattaveedU (PO), Veldhurthy, Guntur Andhra Pradesh.
2. Galeiah kalle, S/o Kotaiah , aged about 64 years, Occ: Rtc Driver, R/o. 6-69,, Uppalapadu, Veladurthi,, Guntur, Guntur Dist, Andhra Pradesh.
3.KOTA NAIK NENAVATHU, S/O SURY NAIK , aged about 58 years, Occ: Rtc Driver, R/o. Rtc Bustand,,Macherla,, Guntur, Guntur Dist, Andhra Pradesh.
4. Saida Naik Korra, S/O Setha Naik , aged about 48 years, Occ: Rtc Driver, Occ: Rtc Driver, R/o. Rtc Bustand, Macherla, Guntur, Guntur Dist, Andhra Pradesh.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 27-07-2024

Hence, you are hereby informed to appear before this court on 27-07 -2024 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //

J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET

Dispute. No.128 / 2023

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Macherla Branch
Represented by its, Legal Officer. ... Disputant
A N D
R. PEDDA BUJJA NAYAK & Other ... Opponents

To
1. Peddabujja Nayak Ramavath, S/o. Yega Naik, aged about: 62years, Occ: Bussines R/o. 1-129, Obulesunipalle Po, Durgi MD, Veldhurthy, Guntur Andhra Pradesh.
2. Balakrishna Naik Hamsavathu S/o Somala Naik H, aged about 39 years, Occ: Asst Excutive. Engineer, R/o. 2-6-24/12, Sugali Colony, Chilakaluripeta Guntur Andhra Pradesh.
3. China Venkateswarlu Ramavath, S/o Bujja Naik R, aged about 39 years, Occ: Sr Asst Railway Dept,, R/o.2-807, Sugali Colony, Chilakaluripeta Po Guntur Andhra Pradesh.
4. Venkateswarlu Ramavathu, S/o China Bala Naik R, aged about 38 years, Occ: Apspdcl, R/o.1- 113, Obulayapalli Durgi Mandal, Guntur Andhra Pradesh.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 27-07-2024

Hence, you are hereby informed to appear before this court on **27-07-2024** at **10.00** A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //

J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET

Dispute. No. 135 / 2023

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Sattenapalli Branch
Represented by its, Legal Officer. ... Disputant
A N D
GUDUGUNURI KOTI EEDDY & Other ... Opponents

To
1. GUDUGUNURI KOTI EEDDY, S/o. Rami reddy, Age:56 years, Occ: Business, R/o.H.No.4-5-102, Korita Padu, Guntur dist, Andra Pradesh. Pincode-522007
2 UPPU SRINIVAS RAO, S/o. Venkateshwarlu Age: 46 years, Occ: Branch Manager, R/o. D:No: 8-6- 48 KAPIL CHITS (KOSTA) PVT LTD, Anand Plaza, Up Stairs, Of, Corporation Bank, Gollamudi, Vari Street, Sattenapalli Guntur dist. -522403,
3 BANDI SRIDEVI,W/o. Shiva Ram Krishna, Age:39 years, Occ: acounts officer, D:No: 8-6-48 KAPIL CHITS (KOSTA) PVT LTD,AnandPlaza, Up Stairs, Of, Corporation Bank, Gollamudi, Vari Street, Sattenapalli Guntur dist -522403

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 27-07-2024

Hence, you are hereby informed to appear before this court on **27-07-2024** at **10.00** A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //

J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET

Dispute. No. 139 / 2023

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Sattenapalli Branch
Represented by its, Legal Officer. ... Disputant
A N D
SHAMSHUDDIN SHAIK, & Other ... Opponents

To
1. SHAMSHUDDIN SHAIK, S/o. Sharifuddin, aged about: 46years, Occ: Rtc Conductor,R/o. ......, DAMMAVAARI STREET, Pedakurepadu PM, GUNTUR, ANDHRA PRADESH
2. LAKSHMANA RAO GODDANTI, S/O. RAMAIAH , AGED ABOUT 58 YEARS, OCC: RTC CONDUCTOR, R/O. 1-3-39/1, AMBEDHAKAR NAGAR, SATTINAPALLI PO, GUNTUR DT, ANDHRA PRADESH.
3. SRINIVASA RAO TUMULURI, S/o. KOTESWARA RAO , aged about 41 years, Occ: Rtc Driver, R/o. DNO: 5-25/3, PEDAKURAPADU PO, PEDAKURAPADU MD, GUNTUR DT, ANDHRA PRADESH.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 27-07-2024

Hence, you are hereby informed to appear before this court on **27-07-2024** at **10.00** A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //

J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET

Dispute. No. 147 / 2023

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Sattenapalli Branch
Represented by its, Legal Officer. ... Disputant
A N D
PILLI DAVID & Other ... Opponents

To
1. PILLI DAVID, S/o. Chinnappa Age: 59 years, Occ: Senior Operator, R/o. H.No: 10-130, Vignana Puram, Phirangipuram, Guntur Dist.
2. PERIKALA ANIL KUMAR, S/o. Arogyaiah Age: 35 years, Occ: Police Department, R/o:10-340/A, Vignana Puram, Phirangipuram, (MD) Guntur, AP
3. KARUMANCHI SATHYA MURTHY,S/o. Prasad rao, Age: 60 years, Occ: Senior Operator, R/o Dno: 8/123/1, Peracherla centre Peracherla (P& MD) Guntur dist.
4. RAYAPUDI BUJJI BABU,S/o. Anthaiah, Age: 50 years, Occ: Night watchmen, H/No:10-226 VignanaPuram Colony Phirangipuram, (PO&MD) Guntur (Dist) AP.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 27-07-2024

Hence, you are hereby informed to appear before this court on 27-07-2024 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //

J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,

విద్యుత్ తీగలు.. జాగ్రత్తగా లేకుంటే యమపాశాలు..



నరసరావుపేట - రొంపిచర్ల మార్గంలో కిందకు ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

- వర్షాకాలంలో పొంచి ఉండే ముప్పు
- రెండేళ్లలో 27 మంది దుర్మరణం
- చిన్నపాటి జాగ్రత్తలతో ప్రమాదాలకు అడ్డుకట్ట

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వర్షాకాలం నేపథ్యంలో పొలాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ. ముఖ్యంగా రైతులు పొలాలకు నీరు పెట్టడానికి వెళ్లి మోటారు స్విచ్ ఆన్ చేసే క్రమంలో పొరపాటున విద్యుత్ షాక్‌కు గురయ్యే ప్రమాదాలు తరచూ జరుగుతుంటాయి. కొందరు బోర్లు, మోటార్లకు మరమ్మతు చేసే క్రమంలో ప్రమాదాల బారిన పడుతున్నారు. పొలాల్లో తెగిపడిన విద్యుత్ తీగలు, కిందకు వేలాడుతున్న తీగల వల్ల ప్రమాదాలు జరుగుతుంటాయి. ఈ నేపథ్యంలో ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా ఇళ్ల వద్ద, పొలాల్లో విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో బావులు, బోరు బావులు, వాగుల వద్ద విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేసి రైతులు పంటలు సాగు చేస్తున్నారు. విద్యుత్ వినియోగంలో ఏ చిన్న పొరపాటు జరిగినా ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది. ఈదురు గాలులు ఎక్కువగా వీచే అవకాశం ఉండడంతో మేత కోసం జీవాలను, పశువులను పొలాల్లోకి తోలుకెళ్లే వారు మరింత అప్రమత్తంగా ఉండాలి.

ప్రమాద పరిహారం ఎవరికి..?

విద్యుత్ శాఖ కేవలం 3 రకాల ప్రమాదాలకు మాత్రమే నష్టపరిహారం అందిస్తుంది. మనుషులు, పశువులు మరణిస్తే సాయం అందుతుంది. గాయాలకు పరిహారం ఉండదు. మనుషులైతే రూ.5 లక్షలు, పశువులైతే రూ.50 వేలు, మేకలు, గొర్రెలకు రూ.7 వేల చొప్పున నష్టపరిహారం చెల్లిస్తుంది. ఏదైనా ప్రమాదం జరిగితే పోలీసులకు ఫిర్యాదు చేయాలి. శవ పంచనామా పత్రాలను విద్యుత్ అధికారులకు సమర్పించాలి. పశువులకైతే ఫొటోతో పాటు పశు వైద్యులు ధ్రువీకరించిన పోస్టుమార్టం నివేదికను విద్యుత్ అధికారులకు అందించాలి.

నష్టపరిహారం ఇలా..

విద్యుత్ తీగలు తెగిపడినప్పుడు వాటికి తగిలి మనుషులు, పశువులు మరణిస్తే నష్టపరిహారం ఇస్తారు. ట్రాన్స్‌ఫార్మర్ తక్కువ ఎత్తులో ఉన్నప్పుడు వాటికి తగిలి చనిపోతే నష్టపరిహారం అందుతుంది. తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలు తగిలి మృత్యువాత పడినా నష్టపరిహారం ఇస్తారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు...

విద్యుత్ పనులు సొంతంగా చేసుకోరాదు. తడి చేతితో స్విచ్ వేయడం, విద్యుత్ పరికరాలను ముట్టుకోవడం వవంటివి చేయకూడదు. ట్రాన్స్ ఫార్మర్ల వద్ద ఫ్యూజులు పోతే కరెంటు ఉండదని మరమ్మతులు చేయకూడదు. మోటార్లను నేలపైన కాకుండా ప్రత్యేక దిమ్మెల మీద ఏర్పాటు చేసుకోవాలి. స్టార్టర్ బోర్డును తడవకుండా చూసుకోవాలి. మోటారు పాడైతే మెకానిక్‌తోనే మరమ్మతులు చేయించాలి. స్టార్టర్ వైర్లు నేలపై ఉంచరాదు. సర్వీసు వైర్లను, మోటార్లకు వాడే తీగలు అతుకులు లేకుండా నాణ్యమైనవి వాడాలి. సబ్ మెర్సిబుల్ మోటారుతో పాటు విద్యుత్ వైరు ఉంటుంది. కొంచెం వైరు తెగి ఉన్నా మోటార్ నుంచి పైన ఉండే వస్తువులకు విద్యుత్ సరఫరా జరిగే అవకాశం ఉంటుంది. ఎవరైనా విద్యుత్ షాక్‌కు గురైతే వెంటనే స్విచ్ ఆఫ్ చేసి పొడవైన కర్ర, ప్లాస్టిక్ పైప్, లేదా ఏదైనా పొడి వస్త్రం ద్వారా వ్యక్తిని తప్పించి ప్రాథమిక చికిత్స అందించాలి.

ప్రమాదాలు ఇలా..

వర్షాకాలంలో పెనుగాలుల కారణంగా విద్యుత్ తీగలు తెగిపోవడం, స్తంభాలు విరిగిపోయి కరెంటు సరఫరా అవుతుండడంతో వాటికి తగిలిన వారు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతుంటారు. రైతులు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లినప్పుడు అక్కడ సరైన వైరింగ్ లేక ఏమరుపాటుతో ప్రమాదాల బారినపడుతున్నారు. డిస్ట్రిబ్యూషన్లు, ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అనుమతి లేకుండా ఫ్యూజులు మార్చే క్రమంలో కరెంటు సరఫరా కావడంతో పలువురు చనిపోయిన సందర్భాలు అనేకం. సర్వీసు వైర్లు, వీధి దీపాలను సరిచేసేందుకు విద్యుత్ స్తంభాలు ఎక్కినప్పుడు కరెంటు సరఫరా జరిగి మృతి చెందిన సందర్భాలూ ఉన్నాయి.

తీగలు తెగి ఉంటే చెప్పండి..



విద్యుత్ ప్రమాదాల పట్ల ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి. పొలాలకు వెళ్లే రైతులు ప్రమాదాల బారిన పడకుండా విద్యుత్ శాఖ అధికారులు సూచిస్తున్న జాగ్రత్తలు పాటించాలి. విద్యుత్ తీగలు తెగపడినట్లు గుర్తిస్తే వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి. గుర్తింపు పొందిన ఎలక్ట్రిషియన్లతోనే విద్యుత్ పనులు చేయించుకోవాలి. స్విచ్‌లు వేసేటప్పుడు, ఆపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. గత రెండేళ్లలో పల్నాడు జిల్లాలో 51 విద్యుత్ ప్రమాదాలు జరగగా వీటిల్లో 23 ప్రమాదాల్లో 27 మంది మనుషులు, 28 ప్రమాదాల్లో 98 పశువులు మృతి చెందాయి. పశువులకు సంబంధించి నష్టపరిహారం కింద రూ.39.16 లక్షలు అందించాం. పెండింగ్‌లో ఉన్న 18 ప్రమాదాలకు సంబంధించి లబ్ధిదారుల వైపు రావాల్సిన అన్ని పత్రాలు రాగానే పరిహారం పంపిణీ చేస్తాం.

ఎస్.శ్రీనివాసరావు, ఎస్ఇ విద్యుత్ శాఖ, పల్నాడు జిల్లా.

త్వరలోనే ఆటోనగర్ నిర్మాణం

- వీలైనన్ని రాయితీల కోసం కృషి - నెలరోజుల్లో కార్యాచరణ
- ఆటోనగర్‌లో అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు

ప్రజాశక్తి - చిలకలూరిపేట



ఆటోనగర్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు

ఆటోనగర్‌ను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని, లబ్ధిదార్లకు స్థానికంగా కేటాయించిన ప్లాట్లనూ ఇస్తామని ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు అన్నారు. ఆటోనగర్‌ను అధికారులతో కలిసి ఎమ్మెల్యే బుధవారం సందర్శించారు. ఆటో నగర్‌కు సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో 2016లోనే ఈ ఆటోనగర్‌కు శంకుస్థాపన చేశామని, ఆటోమొబైల్స్ యూనిట్ల ఏర్పాటుకు ఏపీఐఐసీ 42.30 ఎకరాలనూ కేటాయించిందని తెలిపారు. నాడు రూ.50 కోట్లతో తొలిదశలో రహదారులు, విద్యుత్ స్తంభాలు, అంతర్గత డ్రెయినేజీ పనులు పూర్తి చేసినా అనంతరం వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎక్కడిపనులక్కడే నిలిచాయని చెప్పారు. ఆటో నగర్ పనులు తిరిగి పట్టాలెక్కించేందుకు ఏపీఐఐసీ డీజడ్ఎం జీవన్, ఇంజినీరింగ్ విభాగానికి చెందిన డీజడ్ఎం దొరబాబుతో మాట్లాడారు. ఫేజ్-1, ఫేజ్-2 లను కలిపి మధ్యలో ఉన్న భూముల రైతులు ముందుకొస్తే వాటిని కూడా అభివృద్ధి చేయాలన్నారు. టాటా, మహీంద్రా కంపెనీల తరహా జీపులు తయారుచేసే శక్తి సామర్థ్యాలున్న కార్మికులు ఇక్కడున్నారని, ఎంఎస్ఎంఈలో ఏమైతే ప్రయోజనాలు ఉన్నాయో వాటితో పాటు ఏపీఐఐసీ ద్వారా వచ్చే ప్రయోజనాలను తీసుకుంటామని తెలిపారు. ఈ అంశాలను సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి ఎంతమేరకు రాయితీలు ఇప్పించాలో అంత ఇప్పిస్తామన్నారు. ఎంఎస్ఎంఈ ద్వారా స్టేట్ జీఎస్టీ 9 శాతం ఐదేళ్లు ఉచితంగా ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఎంఎస్ఎంఈలో ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం వరకు రాయితీ వస్తుందన్నారు. 3 శాతం వడ్డీ రాయితీలు ఉన్నాయన్నారు. ఎంఎస్ఎంఈ, ఏపీఐఐసీ, రాష్ట్ర ప్రభుత్వమైతే 25 పైసలకే రుణాలు ఇప్పించే సౌకర్యం ఉందని ఏపీఐఐసీ అధికారులు చెప్పినట్లు తెలిపారు. విద్యు త్ ఛార్జీలను యూనిట్‌కు రూపాయి తగ్గించే సౌకర్యం ఉందని, వీటన్నింటిపైనా సంబంధిత అధికారులతో చర్చిస్తామని చెప్పారు. ఆటో నగర్‌లో 42.30 ఎకరాల్లో 613 ప్లాట్‌లు ఉన్నాయని, 613 మంది కార్మికులకు ఇవ్వొచ్చని తెలిపారు. ఏదైనా పెద్ద షెడ్డు నిర్మాణం చేసుకోవాలంటే 2, 3 ప్లాట్‌లు కూడా తీసుకోవచ్చన్నారు. అందుకు సహకరించేందుకు యూనియన్ బ్యాంకు సిద్ధంగా ఉందన్నారు. నెల రోజుల్లో దీనికి ఒక కార్యాచరణ, కార్యరూపం తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. గతంలో కొందరు ప్లాట్‌ల కోసం డబ్బులు కట్టి వెనక్కి తీసుకున్నారని, ప్రస్తుతం వారి ఆలోచనలు ఏవిధంగా ఉన్నాయో పరిగణలోకి తీసుకుంటామని చెప్పారు. ఇదిలా ఉండగా తాగునీటి అవసరాల కోసం సాగర్ కుడి కాల్వ ద్వారా 5 టీఎంసీలను విడుదల చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని, చిలకలూరిపేటలోని చెరువులను నింపేందుకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. రానున్న 15 రోజుల తర్వాత చిలకలూరిపేటకు తాగునీటి సమస్య ఉండదని చెప్పారు.

ఎమ్మెల్యేకు ఆర్టీసీ ఉద్యోగుల సత్కారం

ఎమ్మెల్యే పుల్లారావును ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు పట్టణంలోని ఆయన నివాసంలో బుధవారం కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులను మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నమ్మించి మోసం చేశారని విమర్శించారు. కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించడంతోపాటు గతంలో ప్రగతి రథ చక్రాల్లా ఉన్న ఆర్టీసీని జగన్ రోడ్డున పడేశారని అన్నారు. విలీనం పేరిట ఆర్టీసీ కార్మికుల ప్రయోజనాలను కాలరాశారని అన్నారు. ఈ నేపథ్యంలో సిఎం చంద్రబాబు కొత్త బస్సులు కొనుగోలు, సర్వీసుల పెంపు, ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి దృష్టి పెట్టారని అన్నారు. త్వరలోనే అమలు కాబోతున్న మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయంతో ఆర్టీసీకి ఆదరణ, ఆదాయం రెండూ సమకూరేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్మికులు స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు.



ఘనంగా ఏకలవ్యుని జయంతి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఎకలవ్యుని జయంతి సందర్భంగా స్థానిక రైతుబజార్ ఎదురుగా ఉన్న విగ్రహానికి ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను ఏర్పాటు చేయగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు మద్దుల వెంకట కోటయ్య కట్ చేశారు. అనంతరం అన్నదానాన్ని ప్రారంభించారు. ఆయనతోపాటు ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.శ్రీనునాయక్ మాట్లాడారు. నాయకులు కె.నాగేశ్వరరావు, కె.నాగేశ్వరరావు, టి.వెంకట నగేష్, బి.చిన్న నాయక్, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మండలంలోని భట్లూరులో ఏకలయ్య జయంతి నిర్వహించగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కుమారుడు, గుంటూరు మాజీ మేయర్ కన్నా నాగరాజు పాల్గొన్నారు. ఏకలవ్యుని విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.



వైసిపి నాయకునికి ఎమ్మెల్సీ పరామర్శ

ప్రజాశక్తి - చిలకలూరిపేట

కొంత కాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వైసిపి సీనియర్ నాయకులు మాభూ మెస్త్రిని రాగన్నపాలెంలోని ఆయన నివాసంలో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ బుధవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో ఎస్.శ్రీనివాసరావు, బక్షు మేస్త్రి, ఎవిఎం సుభాని, ఎ.షరీఫ్, గౌస్ ఉన్నారు.

రత్నకుమార్‌కు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న మండలంలోని కాశీపాడుకు చెందిన టిడిపి నాయకులు నీలం రత్నకుమర్, పాటిబండ్లకు చెందిన పి.రమేష్‌ను టిడిపి మండల అధ్యక్షులు ఎ.రమేష్ బుధవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని కనుక్కుని ఆర్థిక సాయం అందించారు. పరామర్శించిన వారిలో పి.శివయ్య, పి.బాలయ్య ఉన్నారు.



ఆక్రమణల చెరలో డ్రెయినేజీ కాల్వలు

ఫ్లోరింగ్ చేసి నాపరాళ్ళతో మురుగు కాలువ మూత

వర్షపు నీరు కాలువలోకి పోకుండా షాపుల ముందు మెరక

వర్షానికి చెరువుగా మారిన ఆర్ అండ్ బి రోడ్లు

చోద్యం చూస్తున్న ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు

ప్రజాశక్తి - పొన్నూరు



బాపట్ల రోడ్డులో షాపుల ముందు నాప రాళ్ళు పరిచి మూసివేసిన మురుగు కాలువ



బాపట్ల రోడ్డులో డ్రైనేజీ మూసివేసి ఫ్లోరింగ్ చేసిన దశ్యం

పొన్నూరు పట్టణంలో ప్రధాన కూడలి ప్రాంతాల్లో మేజర్ మురుగు కాలువలు ఆక్రమణకు గురయ్యాయి. మురుగు కాల్వల పై పలుచోట్ల స్లాబులు వేశారు. మరికొన్ని చోట్ల నాప బండరాళ్లతో పరిచి యదేచ్ఛగా వ్యాపారాలు సాగిస్తున్నారని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. స్థానిక ఆర్అండ్బి, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు చూసి చూడనట్టు నిర్లక్ష్య వైఖరితో చోద్యం చూస్తున్నారు. వ్యాపార కూడలి ప్రాంతాల్లో షాపుల నిర్వాహకులు షాపుల ముందు మేరక చేసుకుని, ఆర్అండ్బి రోడ్లపై వర్షపు నీరు మురుగు కాలువలోకి పోకుండా అడ్డుకుంటున్నారు. మురుగు కాలువల ముందు షాపుల్లోని షో కేసులు, బల్లలు వేసి వస్తువులను కొనుగోలుదారులకు కనిపించే విధంగా పెడుతున్నారు. విచ్చలవిడిగా మురుగు కాలువలు దాటి ముందుకు వచ్చి రోడ్డు ను సైతం ఆక్రమించి ట్రాఫిక్ కుప్రతి బంధకంగా తయారవుతున్నారు. దీంతో జిబిసి రోడ్డుకు ఇరువైపులా రోడ్లపై వర్షపు నీరు నిలబడి తారు రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. పాదాచారులు, ద్విచక్ర వాహనదారులు ఈ రోడ్డుపై పోవాలంటే నరకయాతన అనుభవిస్తున్నారు. పట్నంలోని పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్, షోరూమ్ లు, షాపుల ముందు డ్రైనేజీ కాలువపై స్లాబులువేసి వేశారు . దీనివల్ల స్థానికులు డ్రైన్ లో విచక్షణ రహితంగా వేస్తున్న వ్యర్ధాలు, ప్లాస్టిక్ సంచులు, చెత్త తొలగించడానికి పారిశుధ్య కార్మికులకు పెద్ద సమస్యగా మారింది. మేజర్ మురుగు కాలువలు. దాటి ముందుకు వచ్చిన ఆక్రమణదారులను కట్టడి చేయాల్సిన అధికా రులు కూడా పూర్తిగా విఫలమయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి, రెవెన్యూ , పోలీస్, మున్సిపల్ అధికారులు చిత్తశుద్ధితో బాధ్యతలు చేపట్టి మేజర్ మురుగు కాలువలపై ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



రైతు బజార్ పంపిణీ కేంద్రంలో పరిశీలిస్తున్న డిఎస్ఓ

బియ్యం, కందిపప్పు పంపిణీ కేంద్రాలను పరిశీలించిన డీఎస్ఓ

ప్రజాశక్తి-తెనాలి

బియ్యం, కందిపప్పు చౌక ధరలకు విక్రయించేందుకు రైతు బజార్లలో ఏర్పాటుచేసిన విక్రయ కేంద్రాలను జిల్లా సివిల్ సప్లైస్ అధికారి పి.కోమలి పద్మ బుధవారం పరిశీలించారు. ఆయా కేంద్రాలలో కందిపప్పు కేజీ రూ.160, బియ్యం రకాన్ని బట్టి కేజి రూ.48, రూ.49 లకు విక్రయిస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు ఏర్పాటుచేసిన స్టాల్స్ ను పరిశీలించిన డిఎస్ఓ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులను పిలిపించి మాట్లాడారు. సరకుల నాణ్యతలో రాజీ పడొద్దని సూచించారు. ఈ సందర్భంగా డిఎస్ఓ మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో ప్రతి కిరాణా దుకా ణంలో ఇవే ధరలకు బియ్యం, కందిపప్పు విక్రయాలకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. బుర్రిపాలెం రోడ్ లోని షణ్ముఖ రైస్ జోన్ వారు ప్రభుత్వం నిర్ణయించిన చౌక ధరలకు బియ్యం కందిపప్పు విక్రయించేందుకు సమ్మతించారు. వారిని డిఎస్ఓ అభినంది ంచారు. వ్యాపారులంతా స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆమె కోరారు. ఆమె వెంట సి ఎస్ డి టి జె వి ఎస్ ఎన్ మూర్తి, రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ రామకృష్ణ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి పి రాంబాబు, సిబ్బంది ఉన్నారు.

అసైన్డ్ భూములకు నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి-తాడేపల్లి

గత ప్రభుత్వం సెంటు పట్టా కింద సేకరించిన తమ అసైన్డ్ భూములకు నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని ఏలూరు జిల్లా శనివారపుపేటకు చెందిన రైతులు బుధవారం మంత్రి నారా లోకేష్కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందించిన మాజీ మంత్రి ఆళ్ల నాని అండతో సిబ్బంది అన్యాయం చేశారని వాపోయారు. ఎపి గిరిజన సంక్షేమం మినీ గురుకులాల్లో పని చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి టైమ్ స్కేల్ వర్తింపజేయాలని కోరారు. తన కుమారుడిని గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నాయకులు తమ కోడలితో కలిసి దారుణంగా హత్య చేయించారని నవులూరుకు చెందిన సత్తెనపల్లి రామాంజనేయులు మంత్రి లోకేష్ ముందు కన్నీంటి పర్యంతమయ్యారు. తన కుమారుడిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఇంకా పలు సమస్యలపై పలువురు మంత్రి నారా లోకేష్ను కలిసి వినతిపత్రాలు అందజేశారు. సమస్యలు ఆసాంతం విన్న మంత్రి పరిష్కరిస్తానని హామీనిచ్చారు.



ఘనంగా ఏకలవ్య జయంతి వేడుకలు

ప్రజాశక్తి-మంగళగిరి :ఏకలవ్య జయంతి సందర్భంగా మంగళగిరి పట్టణం నాంచారమ్మ చెరువులో పట్టణ ఏపీ ఏరుకుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ. పేరం ఏడుకొండలు పాల్గొ ని మాట్లాడతూ ఏకలవ్యుని పట్టుదల అకుంఠిత దీక్ష గురుభక్తి కలిగి ఉన్నగొప్ప వీరుడు ఏకలవ్యుడు అని అన్నారు. మహాభారతంలో విలువిద్య నేర్పమని ద్రోణుని అడిగిన అతను కుల దురహంకారంతో నేర్పనని చెప్పటం, అతని బొమ్మని పెట్టుకుని అకుంటీత దీక్షతో, పట్టు వదలని విక్రమార్కుడిలా, విల్లువిద్యను నేర్చు కొనినాడు, కార్యక్రమంలో పాలపర్తి మోజేష్, నల్గొండ తాతారావు, దాసరి గోపి, ఉయ్యాల కోటేశ్వరరావు, దాసరి చంద్ర సాయి,ఉయ్యాల పండు,తోకల రాము,కుంభ గణేష్, జగన్నాథం ఏసు, జగన్నాథం ఫిరోజ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి ఏకాగ్రతకు, కఠోర దీక్షకు నిలువెత్తు నిదర్శనం ఏకలవ్యుడిని ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు అన్నారు. బుధవారం ఏకలవ్య జయంతి సందర్భంగా తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయం ముందు గల ఏకలవ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఏకాగ్రతతో విలు విద్యను అభ్యసించి అందులో రాణించిన గొప్ప వ్యక్తి ఏకలవ్యుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, జి.వేణుగోపాలరెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షులు ఇట్టా భాస్కర్, పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, దొంతిరెడ్డి సాంబిరెడ్డి, ఎ.మురళీ, ఇ.పెంచలయ్య, ఎ.కుసుమ, బి.రవి, ఎ.నరేష్, శౌరి, చాంద్బాష, జనసేన పార్టీ శేషుబాబు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న పాగళ్ల ప్రకాష్

దళిత రాజకీయ చైతన్యమే కారంచేడు సంఘటన

ప్రజాశక్తి-గుంటూరు

కారంచేడు దళితులపై 1985లో అగ్రకుల భూస్వాముల దమనకాండకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమ ఫలితంగా దళిత ఆత్మగౌరవ పోరాట బావుటా దేశంలో సరికొత్త సామాజిక న్యాయశక్తిగా మారి నూతన చట్టాలను సాధించి, రాజ్యాంగ హక్కులు పొందగలిగామని భీమ్భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ తెలిపారు. 39వ కారంచేడు దళిత అమరవీరుల సంస్మరణసభ బుధవారం స్థానిక అరండల్పేటలోని భీమ్భారత్ కార్యాలయంలో నిర్వహించారు. న్యాయవాది రావినూతల కమలకుమారి సభకు అధ్యక్షత వహించగా పాగళ్ళ ప్రకాష్ మాట్లాడుతూ దళిత ఉద్యమాలు, అంబేద్కర్ భావజాలం స్ఫూర్తితో రాజకీయ సాధికారతతో దళిత లిబరేషన్ ఉద్యమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.సభలో న్యాయవాది వెంగల కోటేశ్వరరావు, బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర కోఆర్డినేటర్ సాదు మాల్యాద్రి, ప్రజాపోరు రాష్ట్ర అధ్యక్షులు పాటిబండ్ల కోటేశ్వరరావు, దళిత మహాసభ రాష్ట్ర నాయకులు కొరబండి బాబురావు, డెమోక్రటిక్ పార్టీ అధినేత టెన్నిస్రాయ్, వివిధ సంఘాల నాయకులు చిన్నం డేవిడ్ విలియమ్స్, బాపట్ల ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

అశ్లీలతపై 'మాఎపి' మండిపాటు

ప్రజాశక్తి-తెనాలిరూరల్ :అణుబాంబు కన్నా ప్రమాదకరంగా సోషల్ మీడియా చాప కింద నీరుల విస్తరిస్తుందని కేంద్ర సెన్సార్ బోర్డు మాజీ అధ్యక్షులు దిలీప్ రాజా అన్నారు. స్థానిక సుల్తానాబాద్ 'మా-ఎపి' కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు అశ్లీల దృశ్యాల ప్రసారాలపై మండిపడ్డారు. ఫేస్ బుక్, యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ లాంటి మాధ్యమాల్లో అధిక శాతం అశ్లీలత, శృంగారం, మహిళలపై అసభ్యకర పోస్టింగులు ప్రసారమౌతున్నాయని అన్నారు. సంస్కృతి, సంప్రదా యాలకు నెలవైన భారతదేశ ఆచార సాంప్రదాయాలను తుంగలో తొక్కుతూ సోషల్ మీడియా వ్యవహరిస్తున్న తీరును మా ఎపి తీవ్రంగా ఖండిస్తుందని



సమావేశంలో మాట్లాడుతున్న దిలీప్ రాజా

అన్నారు. అశ్లీలతను పెంచి పోషిస్తున్న సోషల్ మీడియాపై తప్ప కుండా సెన్సార్ పెట్టాల్సిందేనని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. . కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్లను అమలు చేయకపోతే ప్రజాస్వామ్యవాదులు, మహిళా సంఘాల నాయకులు, అభ్యుదయ న్యాయవాదులతో పెద్దయెత్తున ఆందోళనకు దిగుతామన్నారు. భావవ్యక్తీకరణ స్వేచ్ఛతో వీక్షకులకు ఇబ్బంది కలిగేలా పోస్టింగులు పెట్టడం నేరమన్నారు. సోషల్ మీడియాపై సెన్సార్ విధించమని ముందుగా కేంద్ర సమాచార శాఖ మంత్రిని స్వయ ంగా కలిసి విజ్ఞప్తి చేస్తామని, అనంతరం పార్లమెంట్లోని అన్ని రాజకీయ పార్టీల నేతలతో సంప్రదించేలా కార్యవర్గ సభ్యులు తీర్మానాన్ని ఆమోదించినట్లు పేర్కొన్నారు. అనంతరం మా-ఎపి ముఖ్య న్యాయ సలహాదారులు కనపర్తి మధుకర్ మాట్లాడుతూ సోషల్ మీడియాలో ప్రసారం చేస్తున్న డబుల్ మీనింగ్ ట్రోల్స్, మీమ్స్ లను తీవ్రంగా పరిగణిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకునేలా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సిని నిర్మాత బోడపాటి మల్లికార్జునరావు, నటుడు మిలిటరీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

27న కెఎల్యులో సిల్వర్జూబ్లీ వేడుకలు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో చదివిన 1995-99 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకల 2024 అధికారిక పోస్టర్ను బుధవారం వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కె.సిహెచ్ శ్రీకావ్య తదితరులు ఆవిష్కరించారు. సిల్వర్ జూబిలీ వేడుక ఈ నెల 27న జరగనుందని పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ శ్రీకావ్య తెలిపారు. ఈ సిల్వర్ జూబిలీ వేడుక యూనివర్సిటీ లోని పూర్వ విద్యార్థుల సంబంధాల విభాగంచే నిర్వహింపబడుతుందని పేర్కొన్నారు. సిల్వర్ జూబిలీ వేడుకలో 1995-99 బ్యాచ్ కు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమ ముఖ్యఉద్దేశం పూర్వ విద్యార్థులలో స్నేహభావాన్ని పెంపొందించి గత జ్ఞాపకాలను నెమరు వేసుకోవడానికి స్ఫూర్తిని పెంచుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వేడుకలో పలు ఆకట్టుకునే కార్యక్రమాలు, నెట్వర్కింగ్ సెషన్లతో పాటు పూర్వ విద్యార్థులకు వర్సిటీతో ఉన్న బంధాన్ని బలపరచడం ప్రధాన లక్ష్యమన్నారు. ఈ వేడుక కేఎల్ యూనివర్సిటీకి మరో మైలురాయిగా అభివర్ణించారు. దీంతో పాటు పూర్వ విద్యార్థులతో జీవితాంతం సంబంధాలను కొనసాగించడం, వారి నిరంతర అభివృద్ధికి తోడ్పడడానికి ఎంతగానో ఉపయోగ పడు తుందన్నారు. కార్యక్రమంలో ఉద్యోగ కల్పనల డైరెక్టర్ డాక్టర్ ఎం. వెంకట నారాయణ, ఇంజనీరింగ్ కళాశాల వైస్-ప్రిన్సిపల్, ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ ఎం. సుమన్, సిఎస్ఇ-రెగ్యులర్ విభాగాధిపతి డాక్టర్ టి. పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరించిన విసి పార్థసారధివర్మ తదితరులు



మట్టిని అక్రమంగా తవ్వుతున్న వాహనాలు సీజ్

ప్రజాశక్తి - నకరికల్లు

మండలంలోని త్రిపురాపురం కొండ వద్ద మట్టి అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు తహశీల్దార్ లక్ష్మీనారాయణ బుధవారం అకస్మిక తనిఖీలు చేపట్టారు. మట్టిని తవ్వుతున్న పొక్లెయినర్, రెండు ట్రాక్టర్లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుతం పట్టుబడ్డ వాహన యజమానులపై కేసు నమోదు చేస్తామని చెప్పారు.



ముస్లిములతో వేడుకల్లో ఎమ్మెల్యే అరవిందబాబు

మతసామరస్యానికి ప్రతీక మొహరం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మతసామరస్యానికి ప్రతీక మొహరం అని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. పట్టణంలోని కోట సెంటర్‌లో గల మసీదులో మొహరం వేడుకల్లో ఆయన బుధవారం పాల్గొన్నారు. ముస్లిములు అత్యంత గౌరవప్రదంగా భావించే పీర్ల పండుగ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ముస్లిమ్ పెద్దలు మాట్లాడుతూ ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం మొదటి మాసాన్ని మోహరంగా పేర్కొంటారని, 680లో ముయవియ సైన్యంతో జరిగిన కర్బలా యుద్ధంలో హుస్సేన్ అతని బంధువులు, అతని పరివారమంతా చంపబడ్డారన్న చరిత్ర, వారి త్యాగానికి గుర్తుగా మొహరం వేడుకలను నిర్వహిస్తారని వివరించారు.

ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు



ప్రజాశక్తి - వినుకొండ

తొలి ఏకాదశి సందర్భంగా బుధవారం పల్నాడు జిల్లా వ్యాప్తంగా వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా వినుకొండలోని గంగా పార్వతి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి తిరునాళ్ల వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు హాజరయ్యారు. అమ్మ ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం స్టాల్‌ను సందర్శించారు. తాగునీటి కేంద్రాలను, వైద్య శిబిరాలను ప్రారంభించారు. రామలింగేశ్వర స్వామి ఆలయం, కొండ ఘాట్ రోడ్డు నిర్మాణ దశలో ఉన్నాయని, వాటిని పూర్తిచేసే బాధ్యత తమదని చెప్పారు. త్వరితగతిన దేవాలయం, కొండపైకి తారు రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. ఆలయ నిర్మాణానికి నూతన కమిటీ, ఘాట్ రోడ్డు నిర్మాణానికి మొదట ప్రారంభించిన కమిటీ సభ్యుల భాగస్వామ్యం, ప్రజల సహాయ సహకారాలు తీసుకుంటామని చెప్పారు. రామలింగేశ్వర స్వామి దేవాలయానికి వచ్చు మెట్ల మార్గం తొలగించారని, త్వరలో మెట్ల నిర్మాణం చేపడతామని అన్నారు. హిమాలయ గురూజీ కొండపై అఖండ జ్యోతి కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. సందర్శకులకు అన్నప్రసాదాలు, తాగునీరు కేంద్రాలను ఏర్పాటు చేయడంపై తన భార్య, ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతిని అభినందించారు. హిందువులపై అభిమానం, గౌరవంతో ముస్లిములు మొహరం పండుగను జరుపుకొని ఊరేగింపును గురువారం నిర్వహించుకునేలా నిర్ణయం తీసుకోవడానికి మత సామరస్యానికి అద్దం పడుతోందని ఎమ్మెల్యే అభినందించారు. ఇదిలా ఉండగా కొండపై వ్యాపారులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఆలయం వద్ద కొబ్బరికాయలు అధిక ధరకు విక్రయిస్తుండడాన్ని గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. కొబ్బరికాయ రూ.30-40కు విక్రయించాలని ఆదేశాలిస్తే అధిక ధరలకు విక్రయించడం ఏమిటని దేవదాయ శాఖ అధికారులను ఆయన నిలదీశారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ తొలి ఏకాదశి, మొహరం పండుగలు ఒకేరోజు వచ్చినప్పటికీ వినుకొండలో హిందూ ముస్లిములు ఐక్యతతో మతసామరస్యానికి నిదర్శనంగా పండుగలు జరుపుకోవడం సంతోషకరమన్నారు. ఇదిలా ఉండగా కొండపై శాంతి ఆశ్రమం ట్రస్ట్, హిమాలయ గురూజీ ఆధ్వర్యంలో అఖండ జ్యోతి ప్రజ్వలన సాయంత్రం వైభవంగా జరిగింది.నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కన మల్లికార్జునరావు, జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు, ప్రముఖులు పాల్గొన్నారు. జ్యోతిని 1000 కిలోల ఆవు నెయ్యి, 650 మీటర్ల వత్తితో తయారు చేశారు.



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కోటప్పకొండ వద్ద వేడుకల్లో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొన్నారు. కొండ దిగువన ఉన్న ఆర్యవైశ్య, కమ్మ, కాపు, కుమ్మర సత్రాల్లో నిర్వహించిన అన్నదానం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గిరి ప్రదక్షిణ ఏర్పాట్ల విషయంలో అధికారుల చొరవను అభినందించారు. కొద్దిపాటి ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడగా పోలీసులు తీసుకున్న జాగ్రత్తలతో సందర్శకులు సమయానికి దర్శనం చేసుకోగలిగారన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కపలవాయి విజయ్‌కుమార్, అత్తులూరి సుబ్బారావు, మాజీ ఎంపిపి కడియం కోటి సుబ్బారావు, వేల్పుల సింహాద్రి యాదవ్, డాక్టర్ కంకణంపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అమరావతి

వైకుంటపురంలోని శ్రీ పద్మావతి ఆండాళు సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి సందర్శకులు తరలిరావడంతో ఆ ప్రాంగణం కిటకిటలాడింది. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ దంపతులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. సందర్శకులు కృష్ణానదిలో స్నానాలానంతరం కొండ మీద గల స్వామివారి దర్శనానికి మెట్ల మార్గం కుండా, ఘాట్ రోడ్డు ద్వారా దర్శించుకున్నారు. సందర్శకుల కోసం ఆలయ ప్రాంగణంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త వాసిరెడ్డి సదాస్వరూప్, గ్రామస్తుల సహకారంతో భారీ అన్నదానం నిర్వహించారు. కోలాట భజన మాస్టారు సాంబశివ రావు ఆధ్వర్యంలో కోలాట భజన కార్యక్రమం నిర్వహించారు. ఏర్పాట్లను ఆలయ కార్య నిర్వహణ అధికారి సాయిప్రతాప్ పర్యవేక్షించారు. సీఐ ఏవీ బ్రహ్మం బందోబస్తును పర్యవేక్షించారు.

ప్రజాశక్తి పెదకూరపాడు

తొలి ఏకాదసి సందర్భంగా మండలంలోని గారపాడు, హుస్సేనగరం, బలుసుపాడు, ఖమ్మంపాడు, లింగంగుంట్ల, పెదకూరపాడు, తాళ్లూరుతోపాటు పలు గ్రామాల్లో బుధవారం భోజన వితరణ చేశారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, భార్య లావణ్య, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

కొండ క్రింద కాకతీయ కమ్మ సత్రంలో వేడుకలు నిర్వహించగా ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - విజయపురిసౌత్, మాచర్ల

మాచర్ల మండలం ఎత్తిపోతలలోని దత్తాత్రేయస్వామి, రంగనాథస్వామి దేవాలయాల్లో వేడుకలు నిర్వహించగా ఉభయ రాష్ట్రాల నుండి సందర్శకులు భారీగా తరలివచ్చారు. వీరికోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం 10 వేల మందికి అన్నదానం చేపట్టారు. ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. అయితే సందర్శకులకు వసతుల కొరత వెంటాడింది. స్నానాలు చేసేందుకుఇబ్బంది పడ్డారు. గతంలో మాదిరిగా షవర్ స్నానాలు ఏర్పాటు చేయకపోవటంతో మురికిగా ఉన్న వాగు నీటిలోనే స్నానాలు చేయాల్సి వచ్చింది. రద్దీ ఎక్కువగా ఉండటంతో ట్రాఫిక్ సమస్య తలెత్తి ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.దారునాయక్, తాళ్లపల్లి సర్పంచ్ పసుపులేటి బ్రహ్మానాయుడు హాజరయ్యారు. మాచర్ల రూరల్ సిఐ కె.సురేష్ పర్యవేక్షణలో విజయపురిసౌత్ ఎస్ఐ పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ ఈఓ సాంబయ్య, వజ్రం నాయక్, బట్టు సత్యనారాయణ, నాలం అమరలింగేశ్వరావు, నర్సింహారావు, పెద్దిరాజు, పగడాల నాగేశ్వరావు పాల్గొన్నారు.

తొలి ఏకాదశి సందర్భంగా మాచర్ల పట్టణంలో వడ్డెర బజార్లోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో స్వామివారికి బంగారు నామాలను మండవ శ్రీనివాసరావు దేవాలయ కమిటీ చైర్మన్ గోవిందరాజులకు అందజేశారు. దాత మండవ శ్రీనివాసరావు మాట్లాడుతూ 34 గ్రాముల బంగారంతో స్వామివారికి నామాలు మాచర్లలో తయారు చేయించామని, నామాల విలువ రూ.2.5 లక్షలని తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు ఒ.చెన్నకేశవరావు, కె.శ్రీనివాసరావు, యు.ఏడుకొండలు పాల్గొన్నారు.

ఘనంగా మొహర్రం వేడుకలు

ప్రజాశక్తి - పొన్నూరు

మతసామరస్యానికి ప్రతీక అయిన హాజరత్ మొహమ్మద్ వారి మనుమలు హాజరత్ ఇమామే హసన్ హాజరత్ ఇమామే హుస్సేన్ వారి త్యాగాలను స్మరిస్తూ వారి జ్ఞాపకార్థం జరుగుతున్న మోహర్రం పండుగ వేడుకలు బుధవారంతో ముగిసాయి. చివరి రోజు అయిన షహదత్ రోజున పట్టణంలోని పీర్ల చావిడి వద్ద నుండి చిన్న , పెద్ద



తరగతులు గొప్ప ఊరేగింపుగా బయలుదేరి పాత పొన్నూరు లోని కార్బల వద్దకు చేరి అక్కడ ఫతేహ ఖాని చదివి, ప్రసాదం పంపిణీ చేశారు. ఊరేగింపులో మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో మొల్లా ముజావర్ల కమిటీ మొల్లా కరీమ్, మొల్లా గబ్బర్ బాషా, మొల్లా సంధాని,మొల్లా నజీర్, షేక్ , ఖాదర్, షేక్ మునవార్, మొల్లా నజుముద్దీన్, మొల్లా ఖాలీల్ బాషా, మొల్లా బాజి, షేక్ గౌస్, మొల్లా అఫ్రీద్, మొల్లా ఆర్షద్, మొల్లా జలీల్, మొల్లా ఇమ్రాన్, షేక్ రఫీ, షేక్ అమీన్, తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ బాలోత్సవ్‌భవన్‌లో

21న వైతాళికుల చిత్రపటాల ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ



తెలుగు రాష్ట్రాలలో సమాజాన్ని పురోగమనం వైపు నడిపించేందుకు కృషి చేసిన వైతాళికుల చిత్రపటాలను ఈ నెల 21న బాలోత్సవ్ భవన్లో ఆవిష్కరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎంబి విజ్ఞాన కేంద్రం నిర్వహిస్తున్న ఉదయం పది గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత డాక్టర్ కెఎన్ మల్లేశ్వరి, సాహితీ విమర్శకులు తెలకపల్లి రవి, క్రియా పిల్లల పండుగ నిర్వాహకులు ఎస్ఎస్ఆర్ జగన్నాథరావు, సాహితీవేత్తలు బాలాంత్రపు ప్రసూన, అనిల్ డాని, సత్యాజీ, ఎస్.అనిల్ అతిథులుగా పాల్గొంటారని చెప్పారు. తెలుగు నాట 1650, 1700 సంవత్సరాల కాలంలోనే అభ్యుదయ భావాలు పూరించిన పోతులూరి వీరబ్రహ్మం, ప్రజాకవి వేమన, వితంతు వివాహాలు జరిపించిన కందుకూరి, కుల వ్యవస్థపై కత్తి ఝుళిపించిన గురజాడ, తెలుగు భాషను పామరుల వద్దకు చేర్చిన గిడుగు రామ్మూర్తి, స్త్రీల హక్కులకై పోరాడిన గుడిపాటి వెంకటాచలం, స్వాతంత్ర్యం పేదల కోసమని నినదించిన కుసుమ ధర్మన్న, తెలంగాణ పోరాట యోధుడు మగ్దూం మోహిద్దీన్, మరో ప్రపంచం కోసం శంఖారావం పూరించిన శ్రీశ్రీ, స్త్రీల అభ్యుదయానికి కృషి చేసిన బండారు అచ్చమాంబ, తెలంగాణ పోరాటానికి సాహిత్యం అందించిన దాశరథి కృష్ణమాచార్య మొదలైన 32 మంది మహోన్నతుల చిత్రపటాలను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు రచయితలు, కవులు, కళాకారులు సాంస్కృతిక రంగ ప్రేమికులు పాల్గొనాలని కోరారు.

ఈ సమావేశంలో ఎంబివికె కార్యదర్శి పి.మురళీ కృష్ణ, ప్రముఖ రచయిత్రి మందరపు హైమావతి, ప్రముఖ చిత్రకారులు అరసవిల్లి గిరిధర్, క్రాంతి కిరణ్, జాషువా సాంస్కృతిక వేదిక కార్యదర్శి గుండు నారాయణ, జెఎంఎస్ వ్యవస్థాపకులు జె చక్రవర్తి, పాత్రికేయులు కె జయరాజ్, నాటక దర్శకులు పిళ్ల నటరాజు, టి.క్రాంతికిరణ్ పాల్గొన్నారు.

బోద వ్యాధిగ్రస్తులకు రుణాలు పంపిణీ

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక పాత ప్రభుత్వ వైద్యశాల ఆవరణలోని ఫైలేరియా యూనిట్ లో బుధవారం ప్రముఖ వ్యాపార దిగ్గజం తెనాలి డబుల్ హార్స్ వారి సౌజన్యంతో, లెప్రా సొసైటీ వారి ద్వారా 20 మంది కుష్ఠ, బోద వ్యాధిగ్రస్తులకు ఫైలేరియా యూనిట్ సీనియర్ హెల్త్ ఇన్స్పెక్టర్ జి రవికుమార్, పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ చేతుల మీదుగా సూక్ష్మ రుణాలను చెక్కుల రూపంలో అందించారు. లెప్రా సొసైటీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎం.రాధిక మాట్లాడుతూ తమ సంస్థ తెనాలి డబుల్ హార్స్ వారి సహకారంతో 20 మందికి కుష్ఠ, బోద వ్యాధిగ్రస్తులకు రుణాలు అందజేసినట్లు తెలిపారు. వ్యాధిగ్రస్తుల పిల్లలకు ఉన్నత విద్య నిమిత్తం ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. సంస్థ ఫిజియోథెరపిస్ట్ నాగరాజు మాట్లాడుతూ తెనాలి డబుల్ హార్స్ వారి సహకారంతో ప్రతినెల మూడవ బుధవారం బోద వ్యాధిగ్రస్తులకు స్వయం సంరక్షణ శిబిరము నిర్వహించి వారికి



రుణాల పంపిణీలో లెప్రా సొసైటీ, ఫైలేరియా బృందం

అవసరమైన మందులు, పాదరక్షలు ఉచితముగా అందిస్తున్నట్లు చెప్పారు. ఈ సహకారము చేస్తున్నందుకు రమణ కుమార్, ఫైలేరియా యూనిట్ సిబ్బంది తెనాలి డబుల్ హార్స్ వారికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణయ్య, ఆరోగ్య సిబ్బంది ఎ బాలచంద్రమౌళి, టి శివరామప్రసాద్, డి శ్రీనివాసరావు, వై ఎల్లయ్య, షేక్ బాషిద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ధర్మారావు

దళిత బాలికపై అత్యాచారం, హత్య కేసులో నిందితుడిని అరెస్ట్ చేయాలి

ప్రజాశక్తి - తెనాలి

మైనర్ బాలిక పై అత్యాచారం చేసి, హతమార్చిన దుండగుడిని తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఉన్నం ధర్మారావు డిమాండ్ చేశారు. రూరల్ గ్రామం కొలకలూరు బాబు జగజ్జీవన్ రామ్ రీడింగ్ రూమ్ వద్ద బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గుంటూరు జిల్లా చేబ్రోలు గ్రామంలో మైనర్ బాలికపై అత్యాచారం, ఆపై హత్య ఘటనపై తీవ్రంగా స్పందించారు. నిందితుడిని అరెస్ట్ చేయటంలో పోలీసులు తాత్సారం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కేసులో పోలీసులు నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు పోరాడుతామన్నారు. టిడిపి నాయకులు ఉన్నం రాంబాబు మాట్లాడుతూ మతురాలి కుటుంబానికి ఎక్సగ్రేషియా ప్రకటించి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఎకరా సాగు భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తొలుత కారంచేడు మత వీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో మోదుకూరి దావీదు, ఉన్నం చిన్న జాను, అంతోను, సన్నీ, వి ఇమ్మానుయేలు, గోపి, జి నిఖిల్ పాల్గొన్నారు.




న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంను ప్రారంభిస్తున్న జస్టిస్ దుర్గా ప్రసాదరావు

మల్కాపురంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - తుళ్లూరు

న్యాయ సేవలను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంను ప్రారంభించడం జరిగిందని సంస్థ ఎగ్జిక్యూటీవ్ చైర్మన్ జస్టిస్ యు దుర్గాప్రసాదరావు అన్నారు. మండలంలోని మల్కాపురం గ్రామంలో సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న భవనంలో రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ కార్యకలాపాలను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదరికం వల్ల న్యాయం కోసం కోర్టుకు రావడానికి వెనుకాడేవారికి ఉచిత న్యాయ సహాయం అందించడంలో ఎక్కువ కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి భవిత, ఏపీ రాష్ట్ర హైకోర్టు న్యాయ సేవల కమిటి కార్యదర్శి జి మాలతి, న్యాయసేవాధికార సంస్థ పరిపాలనా అధికారి డాక్టర్ హెచ్ అమర రంగేశ్వరరావు, ఉప పరిపాలనా అధికారి జె జె స్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.



సింగరయ్య తిరునాళ్లలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

తిరునాళ్లకు ప్రత్యేక బందోబస్తు

ప్రజాశక్తి-మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల తొలి ఏకాదశి పురస్కరించుకొని సింగరయ్య కొండపైన ప్రత్యేక తిరునాళ్ల జరిగింది. మండలంలోని పలు సమీప గ్రామాల నుండి యాత్రికులు అధిక సంఖ్యలో బారులు తీరారు. తాడికొండ నియోజకవర్గం శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. కొండ ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఏడుకొండూరు సి దార్ల జై కుమార్ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

నేడు హుండీ లెక్కింపు

ప్రజాశక్తి - తెనాలి

పెదకాకాని మల్లేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు కార్యక్రమం గురువారం ఉదయం 8:30 కు ప్రారంభమవుతుందని ఆలయ ఉప కమిషనర్ దాసర శ్రీరామ వరప్రసాద్ బుధవారం తెలిపారు. దేవాదాయశాఖ అనుమతి పొందిన అధికారి పర్యవేక్షణలో దేవస్థానములోని కానుక హుండీలు తెరిచి లెక్కింపు జరుగుతుందని ఆయన తెలిపారు.



శివరామిరెడ్డి భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆర్కే తదితరులు

వైసిపి నాయకులు బొమ్ము శివరామిరెడ్డి కన్నుమూత

పలువురు నాయకులు ఘన నివాళి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామ వైసిపి నాయకులు బొమ్ము శివరామిరెడ్డి బుధవారం తెల్లవారు జామున అనారోగ్యంతో కన్నుమూశారు. మాజీ ఎమ్మెల్యే ఆర్కే, బొమ్ము శివరామిరెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ మురుగు హనుమంతరావు, వైసీపీ ఎంటిఎంసి నగర అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి, నరసింహారావు, వారి నివాసానికి వెళ్లి బొమ్ము శివ రామి రెడ్డి భౌతిక కాయానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



బహిరంగంగా మద్యం సేవించే వారికి కౌన్సెలింగ్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

కాజా గ్రామ డొంక పరిసర ప్రాంతాలలో, పొలాలకు వెళ్ళు రహదారుల వెంబడి బహిరంగంగా మద్యం సేవిస్తూ ఉన్న వారికి మంగళగిరి రూరల్ పోలీసులు బుధవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎస్సై సిహెచ్ వెంకట్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ అందించారు. బహిరంగంగా మద్యం సేవించడం వల్ల నేరాలు జరుగుతున్నట్లు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నట్లు తెలియవచ్చినందున వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.



సుధీర్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న రాజారావు

ఎస్‌సి, ఎస్‌టి ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షునిగా సుధీర్

ప్రజాశక్తి - మంగళగిరి

దుగ్గిరాల మండలం ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ యూత్ అధ్యక్షునిగా పేరకలపూడి గ్రామానికి చెందిన మేదర వెంకట సుధీర్ ను నియమిస్తూ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు బుల్లా రాజారావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మంగళగిరి తెనాలి రోడ్డులోని బాబు జగజీవన్ రామ్ విగ్రహం వద్ద బుల్లా రాజారావు వెంకట సుదీర్ కు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం రాజారావు మాట్లాడుతూ నూతనంగా నియమితులైన వెంకట సుదీర్ మండలంలోని ఎస్సీ, ఎస్టీల సమస్యలను ప్రభుత్వ దష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడం తోపాటు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే సంక్షేమ పథకాలు వారికి అందే విధంగా కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు నాదెళ్ల సునీల్, కనపాల ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుండి న్యూరో సైంటిస్ట్స్ అసోసియేషన్ వార్షిక సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ న్యూరో సైంటిస్ట్స్ అసోసియేషన్ 31వ వార్షిక సదస్సు జులై 19 నుండి 21వ తేదీ వరకూ గుంటూరులోని శ్రీ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహిస్తున్నట్లు సదస్సు చైర్మన్ డాక్టర్ వి.రమాతారక్‌నాథ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు డాక్టర్ ఎన్.వి.సుందరచారి, డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు, ట్రెజరర్ డాక్టర్ శివరామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 21వ తేదీన ప్రతి ఒక్కరికీ మెదడు ఆరోగ్యం అనే నినాదంతో అన్ని వయసులలో వచ్చే మెదడు సమస్యల గురించి అవగాహన పెంచేందుకు బ్రెయిన్ వాక్ నిర్వహిస్తున్నామని తెలిపారు. వార్షిక సదస్సు థీమ్‘ న్యూరోసైన్స్‌లో ఆవిష్కరణలు: పరిశోధనల నుండి బెడ్‌సైడ్ చికిత్సలు తీసుకురావటం’ అని పేర్కొన్నారు. దేశం నలుమూలల నుండి న్యూరోసైన్స్ లీడర్లు, న్యూరాలజీ, న్యూరోసర్జరీలో పీజీ విద్యార్థులు ఈ సదస్సుకు హాజరై తమ పరిజ్ఞానాన్ని పంచుకుంటారన్నారు.

ఆర్‌విఆర్‌లో నూరుశాతం సీట్లు భర్తీ

ప్రజాశక్తి-గుంటూరు

ఇంజినీరింగ్ కాలేజిల్లో ప్రవేశానికి ఇఎపిసెట్ కన్వీనర్ కోటా మొదటి దశలో ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో 2024-25 సంవత్సరానికి అన్ని బ్రాంచిలలో, అన్ని సీట్లు వందశాతం పూర్తి భర్తీ అయ్యాయని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ తెలియజేశారు. తమ కళాశాలను ఎంపిక చేసుకున్న విద్యార్థులకు కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, కోశాధికారి డాక్టర్ కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. కంప్యూటర్ కోర్సులలోనే కాకుండా సాంప్రదాయ కోర్సులైన సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, కెమికల్ ఇంజినీరింగ్ విభాగాల్లోనూ ఈ విద్యా సంవత్సరంలో వందశాతం సీట్లు భర్తీ కావటం శుభపరిణామం అన్నారు.

కిట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో వందశాతం సీట్లు భర్తీ

ప్రజాశక్తి-గుంటూరు

కిట్స్ అక్షర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో 2024-25 విద్యా సంవత్సరానికి మొదటి దశ కౌన్సెలింగ్‌లోనే వందశాతం సీట్లు భర్తీ అయ్యాయని కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు తెలిపారు. కళాశాల యాజమాన్యంపై నమ్మకంతో కళాశాలలో సీట్ ఎంచుకున్న విద్యార్థులు, తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా నిరంతరం కృషి చేస్తామని చైర్మన్ కోయి సుబ్బారావు, సెక్రెటరీ కోయి శేఖర్, డైరెక్టర్ గోగినేని సాంబశివరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకోటయ్య తెలిపారు.

నాట్కో సెంటర్‌కు వీల్ చైర్లు అందజేత

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



ప్రభుత్వ ఆసుపత్రి నాట్కోలో క్యాన్సర్ రోగులకు మంచి వైద్యం అందించడంతో రోగుల సహాయకులు దాతృత్వాన్ని చాటుకుంటున్నారని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రి నాట్కో కు లెప్రసీ సొసైటీ రూ. 20 వేల విలువ గల మూడు వీల్ చైర్స్‌ను అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ క్యాన్సర్ రోగులకు మంచి వైద్యం అందించడం వల్ల సంతోషంగా వెళ్లుతున్నారని అన్నారు. క్యాన్సర్‌కు అవసరమైన వైద్యం రోగులకు అందుతుండటం వల్ల ఆసుపత్రి అభివృద్ధి కోసం వీల్ చైర్స్ ఇవ్వడం అభినంద నీయమని ఆయన అన్నారు. డాక్టర్ దుర్గా ప్రసాద్, డాక్టర్ శివరామ కృష్ణ, నర్సింగ్ సూపరింటెండెంట్ లు ఆషా సజని, గంగమ్మ, నాట్కో కో ఆర్డినేటర్ వై అశోక్ కుమార్, సొసైటీ కో ఆర్డినేటర్ మామిడి రాధిక, పి. గోపాలకష్ణ, వరలక్ష్మి, లలిత సుందరి పాల్గొన్నారు



సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

జెవివిలో సభ్యులుగా చేరండి : ఎమ్మెల్సీ కెఎస్

ప్రజాశక్తి-గుంటూరు

భారతదేశం స్వాతంత్ర్యం పొంది 75 సంవత్సరాలు గడిచిన సందర్భంగా గుంటూరు నగరంలోని పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ, క్విజ్, చిత్రలేఖన పోటీలు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆగస్టు 11వ తేదీన నిర్వహిస్తున్నామని జెవివి గౌరవాధ్యక్షులు, ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు తెలిపారు. జనవిజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు కార్యక్రమం బ్రాడీపేట యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న లక్ష్మణరావు వైజ్ఞానిక స్పృహను పెంచే విధంగా వివిధ రకాల కార్యక్రమాలను జెవివి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలియజేస్తూ ఈ సంస్థలో అందరూ సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు జాన్‌బాబు, నాయకులు డాక్టర్ సత్యనారాయణ ప్రసాద్ గోరంట్ల వెంకటరావు, ఎస్ఎం సుభాని, ఉదయ భాస్కర్, శంకర్‌సింగ్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు





మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు : జిల్లా కలెక్టర్

పారిశుధ్యం మెరుగుదలకు కార్యాచరణ ప్రణాళిక

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో పారిశుధ్యం మెరుగుదలకు వీక్లీ స్పెషల్ శానిటేషన్ యాక్షన్ ప్లాన్ ప్రకారం సూపర్‌వైజరీ అధికారులు పర్యవేక్షణ చేయాలని విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్‌లో నగర కమిషనర్ కీర్తి చేకూరితో కలిసి గుంటూరులో పారిశుధ్య పనుల నిర్వహణపై చర్చించేందుకు జిఎంసి ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు, సూపర్వైజరీ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణంగా ప్రజలు మెరుగైన పారిశుధ్యం, తాగునీటి సరఫరాను కోరుకుంటారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు విధులు నిర్వహించడం కనీస భాధ్యత అని అన్నారు. నగరంలో పారిశుధ్యం, తాగునీటి సరఫరాపై ప్రజలు, ప్రజాప్రతినిధుల నుండి పలు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. మెరుగైన పారిశుధ్యాన్ని సాధించేందుకు ప్రతి డివిజన్‌లో వీక్లీ వర్క్‌ప్లాన్ ఉండాలన్నారు. రోడ్ల మీద వ్యర్థాలు ఉండడానికి వీల్లేదని, అవుట్ ఫాల్ డ్రైన్లలో పూడికతీత పనులు జరుగుతున్నప్పటికీ అంతర్గత వీధుల్లోని డ్రైన్లలో పూడిక తీత జరగట్లేదన్నారు. దాని వల్ల వర్షాలకు డ్రైన్ ఓవర్‌ఫ్లో జరిగి ప్రజలు ఇబ్బంది పడు తున్నారన్నారు. ప్రతి రోజు మధ్యాహ్నం గ్యాంగ్‌వర్క్ ద్వారా అంతర్గత డ్రైన్లు శుభ్రం చేసేలా పర్యవేక్షణ చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా యాంటీ మలేరియా యాక్టివిటి చేపట్టాలని, ఖాళీ స్థల యజమానులకు నోటీసులు ఇచ్చి బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రకాశం బ్యారేజిలో నీరు సమృద్ధిగా ఉందని, నగరంలో నీటి సరఫరాను క్రమబద్ధీకరణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని ప్రాంతాలకు అధికంగా, మరికొన్ని ప్రాంతాలకు కనీసం తాగడానికి నీరు ఇవ్వలేక పోవడం సరికాదన్నారు. గతంలో జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకొని పైప్ లైన్‌లు ఎక్కడైనా డ్రైన్‌లో ఉంటే వెంటనే షిఫ్ట్ చేయాలని, ప్రజల నుండి అందే ఫిర్యాదులు వేగంగా పరిష్కారం చేయాలన్నారు. కమిషనర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ 16 మంది సీనియర్ అధికారులను పారిశుధ్య పర్యవేక్షణకు కేటాయించామని, నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ లక్ష్యంగా కృషి చేస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ల (జిటిఎస్) నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలన్నారు. వీధి వ్యాపారులు తప్పనిసరిగా వ్యర్థాలను జిఎంసి నుండి కేటాయించిన వాహనంకే ఇవ్వాలని, రోడ్లమీద, కాల్వల దగ్గర వేస్తే భారీ మొత్తంలో అపరాధ రుసుం విధిస్తామన్నారు. నగరంలో కమర్షియల్ సంస్థల నుండి వ్యర్థాల సేకరణకు వెంటనే టెండర్ పిలవాలని ఎస్.ఈ.ని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో చెత్త తరలించడంలో వాహనాల సమస్య ఉండకూడదని, ఉదయం 6 గంటల కల్లా వాహనాలు షెడ్ నుండి కేటాయించిన వార్డులకు వెళ్లాలన్నారు. డ్రైన్ల మీద ఉన్న ఆక్రమణలను, ర్యాంప్‌లను పట్టణ ప్రణాళిక అధికారులు తొలగించాలని, పూడిక తీసిన వెంటనే కుప్పలు అక్కడే ఉండకుండా తరలించాలన్నారు. వీధి కుక్కలకు యాంటి బర్త్ కంట్రోల్ (ఎబిసి) ఆపరేషన్లు చేస్తున్నామని, సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. రిజర్వాయర్ పరిధిలో ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా స్థానికంగా ఏఈలు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎస్ఈ శ్యాంప్రసాద్, ఎంహెచ్ఓ మధుసూదన్, ఏడీహెచ్ రామారావు, డిసిపి శ్రీనివాస్, ఏసిపి మురళి తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్న అన్నదాతలు

‘అన్నదాత సుఖీభవ’ పథకాన్ని తక్షణమే అమలు చేయాలి : రైతు, కౌలు సంఘాలు డిమాండ్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అన్నదాతలు సాగుకు ఉపక్రమిస్తున్న నేపథ్యంలో తెలుగుదేశం నాయకత్వంలోని జనసేన బిజెపి సంకీర్ణ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న అన్నదాత సుఖీభవ పథకాన్ని త్వరితగతిన అమలు చేసి రైతులను ఆదుకోవాలని బుధవారం ఆంధ్రప్రదేశ్ రైతు, కౌలు రైతు సంఘాల పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శులు ఏపూరి గోపాలరావు, వై.రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ప్రతి రైతు కుటుంబానికి రైతు భరోసా కింద ఏడాదికి రూ .12,500 ఆర్థిక సహాయం ఇస్తామని మేనిఫెస్టోలో ప్రకటించి అధికారంలోకి వచ్చాక రూ.5 వేలు కోత విధించి రైతులకు మొండి చేయి చూపిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకి పంట పెట్టుబడికి రూ 20 వేలు ఆర్థిక సహాయం చేస్తామని ఇచ్చిన హామీ తక్షణమే అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ ప్రారంభమయిందని, ఏరువాక పౌర్ణమి కూడా అయిపోవడంతో వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న తరుణంలో రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు. గత ప్రభుత్వం మాదిరి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ . 6 వేలకు సంబంధం లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకం క్రింద రూ . 20 వేలు ఆర్థిక సాయాన్ని ప్రతి రైతుతో పాటు, కౌలు రైతులకు కూడా అందజేయాలన్నారు. గత వైసిపి ప్రభుత్వం విడుదల చేసిన జిఓ నెం. 22 ప్రకారం వ్యవసాయ మోటర్లకు ప్రభుత్వం మీటర్లు బిగించే సందర్భంలో ఆనాడు పోరాటం చేస్తున్న రైతు సంఘాలకు మద్దతుగా యువ గళం పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్ స్మార్ట్ మీటర్లు పగలగొట్టాలని పిలుపునిచ్చారు అదే విధంగా నేడు అధికారంలోకి వచ్చిన సందర్భంగా వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించే జీవో నెంబర్ 22న వెంటనే రద్దు చేయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా 2019 భూ యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేసి ప్రతి కౌలు రైతుకి సిసిఆర్సి కార్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-తాడేపల్లి

దుగ్గిరాల మండలం రేవేంద్రపాడుకు చెందిన మెడికల్ విద్యార్థిని మరీదు వర్షకు రామ్ ఆసుపత్రి డాక్టర్ పలగాని శ్రీనివాసరావు బుధవారం రూ.60 వేలు ఆర్థిక సాయం అందజేశారు. విద్యార్థిని సిద్ధార్థ మెడికల్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంబిబిఎస్ చదువుతుంది. హాస్టల్, మెస్‌లకు సంబంధించి ఆర్థిక సాయం కోరుతున్నారని తెలుసుకున్న డాక్టర్ శ్రీనివాసరావు ఈ సాయాన్ని అందించడానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు కంచర్ల కాశయ్య, తులసీదాస్ పాల్గొన్నారు.

